మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :86 | సోమవారం , 24 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com





# SLBC టన్నెల్ దగ్గర కొనసాగుతున్న రెస్క్యూ

ఆపరేషన్ SLBC టన్నెల్‌లో భాగంగా.. లోకోమోటివ్ ట్రైన్ ద్వారా భారీ జనరేటర్‌ను సొరంగంలోకి పంపారు. దాని ద్వారా విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మట్టిని తవ్వే పరికరాలు, అండర్ వాటర్ స్కానర్‌తో రెస్క్యూ టీమ్‌లు సొరంగం లోపలికి వెళ్లాయి. టన్నెల్‌లో మట్టి, బురద నీరు ఎక్కువగా ఉండడంతో రెస్క్యూ టీమ్‌లు వెళ్లడానికి ఆటంకం ఏర్పడుతోందన్నారు నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్. భారీ మోటార్లతో నీటిని బయటికి పంపిస్తున్నామని.. సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నామని ఆయన చెప్పారు.

# యాదాద్రి ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్..

ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.




యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు.

## తెలంగాణలో కొత్త బ్రాండ్ల మందు..!




## కింగ్ కోహ్లీ సెంచరీ.. పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం!




# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తుంది



సీఎం రేవంత్‌రెడ్డిని బీజేపీ కాపాడుతోందంటూ హాట్ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రేవంత్ రెడ్డికి బిజెపి రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. అమృత్ టెండర్ల స్కామ్ నుంచి మొదలుకొని సివిల్ సప్లైస్ స్కామ్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి స్కామ్‌లకు పాల్పడుతున్నా రేవంత్‌ను కాపాడుతూ వస్తున్నారని ఆరోపించారు కేటీఆర్.

సాక్ష్యాధారాలతో సహా అనేకసార్లు కేంద్రానికి ఫిర్యాదు చేసినా మౌనం వహిస్తున్నారన్నారు. గతంలో కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం.. మొన్న సుంకిశాల ప్రమాదంపై కానీ, SLBC టన్నెల్ ప్రమాదంపై స్పందించడం లేదని ఆరోపించారు. సరైన సమయంలో రేవంత్ బిజెపిలో చేరతానని హామీ ఇవ్వడం వల్లనే కేంద్రం ఆయనను కాపాడుతుందనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు కేటీఆర్.

# కేసీఆర్, హరీశ్ రావుకు సంబంధం లేదు...

### వీడిన రాజలింగమూర్తి మర్డర్ కేసు మిస్టరీ

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమంటూ హైకోర్టులో కేసు వేసిన రాజలింగమూర్తి అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. భూపాలపల్లికి చెందిన రాజలింగం రెండ్రోజుల క్రితం తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా.. దుండగులు కత్తులు, గొడ్డళ్లతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈ హత్య తెలంగాణలో సంచలనం సృష్టించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు విచారణ నేపథ్యంలో పిటిషనర్ హత్యకు గురికావటం రాజకీయ ప్రకంపనలు




# దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించారు: కేటీఆర్




పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివ్యంగా ఉన్న రాష్ట్రం 15 నెలల కాంగ్రెస్ పాలనలో దివాలా తీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థతతో రాష్ట్ర ఆర్థికలోటు గరిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. తిక్క నిర్ణయాలు, హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోయిందని దుయ్యబట్టారు. తన చేతగానితనంతో కేవలం ఒక్క ఏడాదిలోనే అన్ని రంగాలనూ సీఎం చావుదెబ్బ కొట్టాడని వ్యాఖ్యానించారు.

# ‘మన్‌కీ బాత్’లో

### తెలంగాణ టీచర్ ప్రస్తావన..కారణమిదే..




మన్‌కీ బాత్‌లో తెలంగాణ టీచర్ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఆదివారం నిర్వహించిన మన్‌కీ బాత్‌లో ప్రధాని జాతినుద్దేశించి మాట్లాడారు.‘ఇటీవల కృత్రిమమేధ (ఏఐ) సదస్సులో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. ఏఐలో భారత్ సాధించిన విజయాలను ప్రపంచం ప్రశంసించింది.


తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ స్కూల్ టీచర్ తొడసం కైలాష్ గిరిజన భాషలను కాపాడడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కైలాష్ కంపోజ్ చేశారు’ అని మోదీ కొనియాడారు.

## తెలంగాణలో 8 మంది ఐపీఎస్‌ల బదిలీ




## నేటిమాట

“నీ పని మీద ప్రేమను కనుగొనగలిగితే, జీవితంలో అద్భుతాలను సాధించగలవు.”



-స్టీవ్ జాబ్స్

# రాజకీయాలు ముఖ్యం కాదు..

### వారికి మంత్రి శ్రీధర్‌బాబు సవాల్




ఎమ్మెల్సీ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొడతామన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. మాకు రాజకీయాలు, ఎన్నికలు ముఖ్యం కాదన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసమే తాము కులగణన సర్వే చేపట్టామన్నారు. మీరు రాజ్యాంగ సవరణ చేయడానికి సిద్ధమా అని బీజేపీని సూటిగా ప్రశ్నించారాయన. ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కార కోసం కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

హీటెక్కిన ఎమ్మెల్సీ ఎన్నికలు

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో అధికార కాంగ్రెస్–విపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం ముదిరిపాకాన పడింది. ఒకరిపై మరొకరు సవాళ్లు–ఛాలెంజ్‌లు విసురుకోవడం మొదలైంది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌తోపాటు బీజేపీపైనా మండిపడ్డారు మంత్రి శ్రీధర్‌బాబు.

## రాజాసింగ్‌ని టార్గెట్ చేసిందెవ్వరు..?



# SLBC టన్నెల్ దగ్గర కొనసాగుతున్న రెస్క్యూ

మొదటి పేజీ తరువాయి

SLBC టన్నెల్ దగ్గరకు చేరుకున్న మంత్రులు ఉత్తమ్, జూపల్లి కృష్ణారావు.. కాంట్రాక్టు ఏజెన్సీలు, రెస్క్యూ సిబ్బందితో భేటీ అయ్యారు. టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలను మంత్రులకు వివరించారు అధికారులు. ఎనిమిది మంది ప్రాణాలు రక్షించడమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు మంత్రి ఉత్తమ్. టన్నెల్ పైనుంచి, పక్క నుంచి తవ్వేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నట్లు ఆయన తెలిపారు.

SLBC టన్నెల్ కూలిన ప్రాంతంలో పైనుంచి తవ్వేందుకు ఉన్న అవకాశాలపై అధికారులతో సమీక్ష చేశారు. కొండపై నుంచి టన్నెల్‌లోకి చేరుకోవాలంటే సుమారు 450 మీటర్లు తవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. SLBC టన్నెల్‌లో పైకప్పు కూలడంతో మట్టి, బురద నీరు భారీగా చేరుకుందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రెస్క్యూ టీమ్‌లు నిమిషం కూడా వేస్ట్ చేయకుండా మట్టి, బురదనీటిని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ ఫోన్ చేశారు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై మాట్లాడిన రాహుల్.. ప్రమాదం జరిగిన తీరు, సహాయక చర్యలపై ఆరా తీశారు.

# దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించారు: కేటీఆర్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివ్యంగా ఉన్న రాష్ట్రం 15 నెలల కాంగ్రెస్ పాలనలో దివాలా తీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థతతో రాష్ట్ర ఆర్థికలోటు గరిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. తిక్క నిర్ణయాలు, హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోయిందని దుయ్యబట్టారు. తన చేతగానితనంతో కేవలం ఒక్క ఏడాదిలోనే అన్ని రంగాలనూ సీఎం చావుదెబ్బ కొట్టాడని వ్యాఖ్యానించారు.

శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ఒక ఎజెండా ప్రకారం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తల్లి లాంటి రాష్ట్రాన్ని కేన్సర్‌తో పోల్చిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ పరువు తీస్తున్నాడు. రేవంత్‌రెడ్డి అబద్ధాలను బట్టబయలు చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌ను విడుదల చేశారు. సీఎం చెబుతున్న అబద్ధాలను తిప్పికొడుతూ సమగ్ర నివేదిక ద్వారా వాస్తవాలు బయట పెట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందనే భయంతో వెబ్‌సైట్ నుంచి ఈ నివేదికను ప్రభుత్వం తొలగించింది'అని కేటీఆర్ ఆరోపించారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేయాలి

సీఎం రేవంత్ రంకెలు వేయడం మాని పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కేటీఆర్ హితవు పలికారు. ఆరు గ్యారంటీలు అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న చోటే సీఎం ఓట్లు అడగాలని సూచించారు. 'రాబోయే రోజుల్లో రేవంత్ ఆడబిడ్డల పుస్తెల తాడు కూడా ఎత్తుకుపోతాడు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రక్షణలో రేవంత్ ఉన్నాడు.

రేవంత్, బండి సంజయ్‌ను ఆర్ఎస్ బ్రదర్స్ అనుకుంటున్నారు. బిల్డర్ల నుంచి చదరపు అడుగుకు రూ.150 వసూలు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం 'ఆర్ఆర్ టాక్స్'విధిస్తోందని గతంలో ప్రధాని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందో చెప్పాలి. బీజేపీలో చేరేందుకు రేవంత్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారా? సుంకిశాల ప్రమాదంలో రేవంత్ ఎవరిని కాపాడుతున్నారో తెలుసు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం డిమాండ్ చేస్తే ఉద్యోగం పోతుందని సీఎం భయపడుతున్నాడు. కృష్ణా జలాల దోపిడీ జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును అసెంబ్లీ వేదికగా ఎండగడతాం. తెలంగాణను ఎవరు తక్కువ చేసి దూషించినా అదే స్థాయిలో సమాధానం ఇస్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు

## : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

గత రెండు ప్రభుత్వాలు రూ. 9 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని విమర్శించారు. మన తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒక సారి గెలిచిన రాష్ట్రంలో మళ్లీ ఆ పార్టీ గెలవడం లేదని ఎద్దేవా చశారు. నిజమైన మార్పు తెలంగాణలో రాలేదని విమర్శించారు.

# తెలంగాణలో 8 మంది ఐపీఎస్‌ల బదిలీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఎనిమిది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్, సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్, గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్, సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్, హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా చైతన్యకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు విడుదల చేశారు.

# మన్‌కీ బాత్'లో తెలంగాణ టీచర్ ప్రస్తావన..

మన్‌కీ బాత్‌లో తెలంగాణ టీచర్ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఆదివారం(ఫిబ్రవరి23) నిర్వహించిన మన్‌కీ బాత్‌లో ప్రధాని జాతినుద్దేశించి మాట్లాడారు.'ఇటీవల కృత్రిమమేధ (ఏఐ) సదస్సులో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. ఏఐలో భారత్ సాధించిన విజయాలను ప్రపంచం ప్రశంసించింది.

తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ స్కూల్ టీచర్ తొడసం కైలాష్ గిరిజన భాషలను కాపాడడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కైలాష్ కంపోజ్ చేశారు' అని మోదీ కొనియాడారు.

'ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం. పది సంవత్సరాల్లో దాదాపు 460 ఉపగ్రహాలను ఇస్రో లాంచ్ చేసింది.చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం.

అంతరిక్షం, ఏఐ ఇలా ఏ రంగమైనా మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది.జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవితాల్లో స్ఫూర్తి నింపేందుకు ఒక రోజు నా సోషల్ మీడియా ఖాతాను వారికే అంకిత చేస్తా'అని మోదీ తెలిపారు.

# యాదాద్రి ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్..

మొదటి పేజీ తరువాయి

యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు.

ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హెూమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హెూమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్ఠించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.

దివ్య విమాన రాజగోపురం యొక్క విశేషాలు

ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.

నానో టెక్నాలజీ.. 50 ఏళ్ల గ్యారంటీ..

మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

# తెలంగాణలో కొత్త బ్రాండ్ల మందు..!

తెలంగాణలోని మందుబాబులకు రేవంత్ రెడ్డి సర్కార్ కిక్కెక్కించే వార్త వినిపించింది. ఇప్పుడున్న బ్రాండ్లతో పాటు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయన్న శుభవార్త తీసుకొచ్చింది. ఈ మేరకు.. కొత్త లిక్కర్ బ్రాండ్స్‌ను ఆహ్వానించేందుకు అవసరమైన చర్యలను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGBCL) చేపట్టింది కూడా. ప్రభుత్వం ఆదేశాల మేరకు.. కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. తెలంగాణలోలేని విదేశీ బ్రాండ్లతో పాటు దేశీయ లిక్కర్ బీర్ కంపెనీలు కూడా తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు.

కొత్త కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా, మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవన్న నిర్ధారణ పత్రాలను దరఖాస్తులో జతపరచాలని టీజీబీసీఎల్ కోరింది. అయితే.. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇటీవల టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇచ్చింది. పర్మిషన్ ఇచ్చిన కొత్త కంపెనీలపై పలు ఆరోపణలు రావడంతో వాటిని మళ్లీ నిలిపేసింది. ఈ నేపథ్యంలో.. తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల ఆహ్వానానికి కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది.

కొత్త దరఖాస్తులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని టీజీబీసీలకు సర్కార్ ఆదేశించింది. టీజీబీసీఎల్ తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను 10 రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది. టీజీబీసీఎల్‌లో ఇప్పటికే రిజిస్టరై.. సరఫరా చేస్తున్న సప్లయర్స్ మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. వీటన్నిటిని తరువాత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొత్త మద్యం బ్రాండ్లపై తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకోనుంది.

గతంలో ఏపీలో వచ్చిన లోకల్ బ్రాండ్లు తెలంగాణకు కూడా వస్తాయని ప్రచారం జరగటమే కాకుండా కొన్ని చోట్ల అమ్మకాలు కూడా జరిపాయి. అయితే వాటిపై పెద్ద ఎత్తున విమర్శలు రావటంతో.. మళ్లీ వాటి అమ్మకాలు నిలిపేశారు. అయితే.. వచ్చే కొత్త బ్రాండ్లు ఎలాంటివన్నది సర్వత్రా చర్చ నడుస్తోంది.

# రాజకీయాలు ముఖ్యం కాదు.. వారికి మంత్రి శ్రీధర్‌బాబు సవాల్

మొదటి పేజీ తరువాయి

రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పనులు, ప్రాజెక్టుల గురించి వివరించారు సదరు మంత్రి. సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గత 10 ఏళ్ళలో పట్టభద్రులు మోసపోయి తమపై నమ్మకంతో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు.

నిరుద్యోగులకు ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. తొలిసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని, గత ప్రభుత్వ తప్పిదం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందన్నారు. 317 జీవోను బీజేపీ ప్రభుత్వం ఆమోదించి, ఇప్పుడు ఆ జీవోపై ఉద్యమం చేసిందని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.

ఏడాదిలో చేసిన పనులు

317 జీవోపై అధికారులతో చర్చించి న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. డీఎస్సీ ద్వారా 10,000లకు పైగా నియామకాలు చేపట్టామని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రూప్-1 పరీక్షలు నిర్వహించకుండా బీఆర్ఎస్-బీజేపీలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కేవలం ఒక్క ఏడాదిలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు.

పట్టభద్రుల సమస్యలపై బీజేపీ వైఖరి ఏంటో స్పష్టం చేయకుండా, తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్తిపై దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు మంత్రి. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 ఐటీఐ సెంటర్లను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తులో విద్యార్థుల కోసం ఇంటర్న్‌షిప్ ప్రవేశ పెట్టబోతున్నట్లు మనసులోని మాట వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టామన్నారు. దీనిపై ఆ పార్టీ వైఖరేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. బీజేపీ-బీఆర్ఎస్‌లు కుమ్ముక్కు అయ్యాయని, అందుకే కారు పార్టీ తమ అభ్యర్థిని నిలుపలేదన్నారు.

కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

అటు బీజేపీ కూడా ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మెదక్, ఖమ్మం పర్యటిస్తుండగా, బండి సంజయ్ మాత్రం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అధికార పార్టీపై పైచేయి సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు కూడా. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టారు ఆ పార్టీ నేతలు. ఆ రెండు పార్టీలూ ఒకటే అని బీజేపీ అంటోంది. లోక్‌సభ ఎన్నికల మాదిరిగా బీజేపీ-బీఆర్ఎస్ ఒకటయ్యాయని అధికార కాంగ్రెస్ అంటోంది.

# కేసీఆర్, హరీశ్ రావుకు సంబంధం లేదు... వీడిన రాజలింగమూర్తి మర్డర్ కేసు మిస్టరీ

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమంటూ హైకోర్టులో కేసు వేసిన రాజలింగమూర్తి అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. భూపాలపల్లికి చెందిన రాజలింగం రెండ్రోజుల క్రితం తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా.. దుండగులు కత్తులు, గొడ్డళ్లతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈ హత్య తెలంగాణలో సంచలనం సృష్టించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు విచారణ నేపథ్యంలో పిటిషనర్ హత్యకు గురికావటం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది.

రాజలింగం హత్య వెనుక మాజీ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట్రామిరెడ్డి హస్తం ఉందని మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై సీబీఐ ఎంక్వైరీకి డిమాండ్ చేశారు. మంత్రి కామెంట్లపై కౌంటర్ ఇచ్చిన గండ్ర.. సీబీసీఐడీ వేసినా ఏ అభ్యంతరం లేదని.. అతడిపై భూతగాదాలకు సంబంధించి అనేక కేసులు ఉన్నాయని.. ఆ కక్షతోనే చంపి ఉంటారని చెప్పారు. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో పోలీసులు ఈ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు. అన్ని కోణాల్లో విచారించి మర్డర్ మిస్టరీని ఛేదించారు.

భూవివాదమే హత్యకు కారణమని పోలీసులు ఫైనల్‌గా గుర్తించారు. పక్కా ప్లాన్ ప్రకారమే హత్య చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కీలక విషయాలు వెల్లడించారు. హత్యలో మొత్తం 10 మంది పాల్గొనగా.. ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. రాజలింగమూర్తికి ఏ1గా ఉన్న సంజీవ్ మధ్య గత కొంతకాలంగా ఎకరం స్థలానికై భూవివాదం నడుస్తోందన్నారు. ఈ క్రమంలో రాజలింగమూర్తిని హత్య చేయాలని పక్కాగా ప్లాన్ చేసినట్లు తెలిపారు. సింగరేణి కాలరీస్ రోడ్డులో కాపు కాసి.. బైక్‌పై వస్తున్న అతడి కంట్లో కారం కొట్టి కత్తులతో పొడిచి దారుణంగా చంపేసినట్లు తెలిపారు.

ఏ1 రేణిగుంట్ల సంజీవ్, ఏ4 కొత్తూరు కిరణ్ సహా మరో ఇద్దరు వ్యక్తులు హత్యలో నేరుగా పాల్గొన్నారని చెప్పారు. మిగతా ఆరుగులువారితో టచ్‌లో ఉన్నట్లు వివరించారు. అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను రిమాండ్‌కు పంపి.. పరారీలో ఉన్న మరో ముగ్గురు కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.

# రాజాసింగ్‌ని టార్గెట్ చేసిందెవ్వరు..?

తెలంగాణ బీజేపీలో ఎమ్మెల్యే రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటు దేనికి సంకేతం? ఇంతకు రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటు ఎవరి మీద..? బయటకు కనిపిస్తున్నది రాజాసింగ్ తిరుగుబాటు ఒక్కటే.. పార్టీలో కనిపించని తిరుగుబాట్లు చేస్తున్న నేతలు ఇంకా ఉన్నారా? అదటుంచితే.. రాజాసింగ్ ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటేనని పార్టీ భావిస్తుందా..? అందులో భాగంగానే పూర్తి స్థాయిలో రాజాసింగ్ ను డియాక్టివేట్ చేసే పనిలో రాష్ట్ర నాయకత్వం ఉందా..? అందుకేపెద్ద తలకాయల చేస్తున్న చిల్లర రాజకీయాలకు దూరంగా ఉంటానని రాజాసింగ్ ప్రకటించారా..? ఇంతకు బీజేపీలో చిల్లర రాజకీయాలు చేస్తున్న పెద్ద తలకాయలు ఎవరు..?

రాజాసింగ్ వైఖరిపై లబోదిబో మంటున్న బీజేపీ వర్గాలు

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్‌మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలాపాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

తేలు కుట్టిన దొంగల్లా ఉండిపోతున్న రాష్ట్ర నాయకులు

ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలు తొలగింపు

గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించింది.

ఫేస్ బుక్ లో 495, వీడియోలు, యూట్యూబ్ లో 211వీడియోలు తొలగింపు

రాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది.

పార్టీలోని పెద్ద తలకాయల పనే అంటున్న రాజాసింగ్

అయితే తనను, తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరనేది ఇంట్రస్టింగ్ గా మారింది. అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది. అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతుండటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారా? అన్న చర్చ మొదలైంది.

బీజేపీలో హీట్ పెంచుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

రాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు.

కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు.

రాజాసింగ్ చెప్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరు?

తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం సరిపోవడం లేదని కేడర్ పెదవి విరుస్తోంది. మరి ఎలాగైన రచ్చ గెలవాలని చూస్తున్న బీజేపీ ఇంటిని ఎప్పటికి చక్కపెట్టుకుంటుందో చూడాలి.

KR TV క్రాంతి

తెలంగాణ

epaper.krtvnews.com

# ఎస్ ఆర్ దాబా ప్రారంభించిన

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గారు



మోత్కూర్ 23ఫిబ్రవరి( క్రాంతి న్యూస్): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన SR దాబా ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గారు గురువారం రోజు నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వం పెంపొందుతుందని తెలిపారు. "ఇలాంటి వ్యాపారాలు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడంలో ముందుంటాయి. యువ పారిశ్రామిక వేత్తలకు మనం అండగా ఉంటే, గ్రామాలు అభివృద్ధి చెందుతాయి," అని సోమిరెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్, పాక్స్ డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు, ఏ ఎంసీ డైరెక్టర్ ఎండి . సమీర్, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించండి



మోత్కూర్ 23ఫిబ్రవరి(క్రాంతిన్యూస్)ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో,ఉపాధ్యాయులు దేవసరి మచ్చగిరి గారిని,భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, పులి సరోత్తం రెడ్డికి , మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం జరిగింది, భారతీయ జనతా పార్టీ టీచర్ల సమస్యల కోసం మరియు 317 జీవో గురించి, బండి సంజయ్ జైలుకెళ్లడం జరిగింది, టీచర్ల సమస్యల కోసం అహర్నిశలు కొట్లాడేది భారతీయ జనతా పార్టీనని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈరోజు ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మోత్కూర్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్, ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ లోకి యువత చేరికలు ...

## బహుజన రాజ్య స్థాపనకై ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమవ్వాలి ...

### - తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ ...



క్రాంతి దినపత్రిక //నూగురు వెంకటాపురం ( ఫిబ్రవరి 23 ) : వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో తాటి సంజయ్, వేల్పుల బాబురావులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది ముందుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జ్ తడికల శివకుమార్ ముందుగా పార్టీ కండువా కప్పి వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తాటి సంజయ్, బాబురావు పార్టీలో చేరడం యంతో శుభపరిణామమని, పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీ మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీలను రాజ్యాధికారానికి తీసుకు వస్తుందని బహుజన రాజ్య స్థాపన కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యం అవ్వాలని బీఎస్పీ ఉద్యమంలోకి వరవడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు వెంకటాపురం మండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు సోషల్ మీడియా ఇన్చార్జి జనగామ కేశవరావు వెంకటాపురం మండలం పార్టీ అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఉపాధ్యక్షులు కంతి నేత్రానంద్ పార్టీ నాయకులు అంగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి అర్హతతో పోస్టల్ శాఖలో ఉద్యోగాలు

## పోస్టల్ శాఖలో నిరుద్యోగ అభ్యర్థికి పోటీ పరీక్షలు పెట్టి నిర్వహించాలని బొచ్చు రాజు స్వేరో

వరంగల్, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):పోస్టల్ జీడీఎస్ నియామకాలు ఇండియా పోస్టులో భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. దేశ వ్యాప్తంగా 21,413 గ్రామీణ్ డాక్ సేవక్(జీడీఎస్) పోస్టుల భర్తీ చేయనున్నారు. ఏపీలో 1215, తెలంగాణలో 519 ఖాళీలున్నాయి. పదో తరగతి అర్హత, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. సైకిల్ లేదా స్కూటర్ నడిపే నైపుణ్యం ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను విడుదల చేసింది అందలో పదో తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టులకు ఎంపిక చేస్తారని. నోటిఫికేషన్ ప్రకటించారు అందుకు పదో తరగతి మార్కుల ప్రకారం కాకుండా ప్రతి ఒక్క నిరుద్యోగులకు పరీక్ష పెట్టి పరీక్షలు పాస్ అయిన ప్రతి అభ్యర్థులకు ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ ఇండిపెండెంట్ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి, బొచ్చు రాజు స్వేరో డిమాండ్ చేశారు పోస్టల్ శాఖలో ప్రతి అభ్యర్థులకు అవకాశం దొరుకుతుంది పదో తరగతి మార్కుల ఆధారంగా ఇచ్చినట్లయితే మిగతా నిరుద్యోగులు నష్టపోతారని పేర్కొన్నారు తక్షణమే ఈ యొక్క మార్కుల మెరిట్ ఆధారంగా నియమించే ఉద్యోగాల ఆలోచనను విరమించాలని రాజు కోరారు



## హసన్‌పర్తి మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభోత్సవానికి హాజరైన 66వ డివిజన్ బి ర్ స్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ గారు





హాసన్ పర్తి , 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హసన్‌పర్తి లో ఎంసిపి (మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిచవనికీ ముఖ్య అతిథిగా హాజరైన 66వ డివిజన్ బి ర్ స్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ గారు ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఈ కాలం యువత క్రీడలలో ఆసక్తి చూపాలి అని కోరుతూ రానున్న కాలం లో యువతకు ఆదర్శంగా నిలవాలి అని కోరారు ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం యువకులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు.

## ఎం,ప్రశాంత్ వర్ధన్,ఎస్ ఐ టాస్క్ ఫోర్స్.



వికారాబాద్, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు మోమిన్ పేట్ మరియి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చెయ్యడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ ప్రశాంత్ వర్ధన్ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరం పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు , ఒక జేసీబీ ని సిజ్ చేసి మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ తెలిపినారు.




# జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా లోని అజం నగర్ టిఎస్ఆర్టిసి ఫ్రీ బస్సులో డబ్బులు తీసుకుంటున్న కండక్టర్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కేంద్రంలోని భూపాలపల్లి టి ఎస్ ఆర్ టి సిడిపో మేనేజర్ ఆధ్వర్యంలో నడుస్తున్న బస్సు నంబర్ AP 36 Z, 0141 గల బస్సు ఉదయం 7 గంటలకు భూపాలపల్లి నుండి, ఆజాంనగర్ – కిష్టారావుపేట వెళుతుంటే కమలపూర్ స్టేజి మీద బస్సు ఎక్కి నాగారం లో దిగాలని ఆధార్ కార్డ్ ఇస్తే నడవదని, బలవంతంగా బస్సు నుండి అందరు చూస్తుంటే దిగమని కిందకు నెట్టాడం జరిగింది.బస్సు లోని వారు చెప్పిన వినకుండా, కండక్టర్ వెంకటేశ్వర్లు ఫోన్ పేలో డబ్బులు కొట్టించుకున్నారు.




ఫ్రీ బస్సులో కూడా ప్రజలను మోసం చేస్తున్న కండక్టర్ వెంకటేశ్వర్లు, ఈ విషయం తక్షణమే డిపో మేనేజర్ కు తెలుపగా వారు అడిగినవి అన్ని పంపించాము. వారి నుండి ఏలాంటి స్పందన రాలేదు, ఫోన్ చేసిన కూడా లిఫ్ట్ చేయడం లేదు,తక్షణమే కండక్టర్ ను విధుల నుండి తొలగించని యెడల, టి ఎస్ ఆర్ టి సి డి ఎం పైన జిల్లా కలెక్టర్ గారికి పిర్యాదు చేస్తామని బాధితురాలు తెలిపారు.

# స్టార్ డైరెక్టర్‌తో నారా లోకేష్..

**» స్టార్ క్రికెటర్లతో చిరంజీవి..**

**» ఇండియా- పాక్ మ్యాచ్‌కు సెలబ్రిటీల క్యూ**





ఐసీసీ టోర్నీలంటే క్రికెట్ ప్రేమికులకు పండగే. అందులోనూ ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్ అంటే చెప్పక్కర్లేదు. ఐసీసీ టోర్నీల షెడ్యూల్ విడుదల చేసిన సమయంలోనే ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఉందా అని అందరి కల్లు ఆసక్తిగా వెతుకుతుంటాయి. ఇక మ్యాచ్ ఉందని తెలియగానే క్రికెట్ ప్రేమికులు రెక్కలు కట్టుకుని మరీ అక్కడ వాలిపోతారు. వేదిక ఏదైనా, ఎంత దూరమైనా, ఖర్చు ఎంతైనా, టికెట్ సంపాదించడం ఎంత కష్టమైనా క్రికెట్ లవర్స్ అవన్నీ పట్టించుకోరు. మ్యాచ్ చూసి తీరాల్సిందే. ఇవన్నీ ఇప్పుడు ఎందుకంటే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇండియా పాకిస్థాన్ మధ్య దుబాయ్ వేదికగా మ్యాచ్ సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ చూడటానికి ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. అందులోనూ సెలబ్రిటీల తాకిడి కూడా అధికంగానే ఉంది. దుబాయ్ వేదికగా జరుగుతున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులతో స్టేడియం మొత్తం నిండిపోయింది. ఈ క్రమంలోనే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా మ్యాచ్ చూసేందుకు వెళ్లారు. విజయవాడ ఎంపీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, స్టార్ డైరెక్టర్ సుకుమార్‌తో కలిసి దుబాయ్ స్టేడియంలో నారా లోకేష్ సందడి చేశారు. టీమిండియా జెర్సీలు ధరించి నారా లోకేష్ మ్యాచ్ ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నారా లోకేష్, కేశినేని చిన్ని, సుకుమార్‌తో పాటుగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కూడా ఉన్నారు.

మరోవైపు మెగాస్టార్ చిరంజీవి కూడా ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌లో సందడి చేశారు. టీమిండియా క్రికెటర్లు అభిషేక్ శర్మ, తిలక్ వర్మతో కలిసి మ్యాచ్ చూస్తూ కనిపించారు మెగాస్టార్ చిరంజీవి. ఈ ఫోటోలు, వీడియోలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 241 పరుగులకు ఆలౌటైంది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు పాకిస్థాన్ ఆలౌటైంది. సౌద్ షకీల్ 62 , మహ్మద్ రిజ్వాన్ 46 పరుగులతో రాణించారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో పాకిస్థాన్ భారీ స్కోరు చేసేలా కనిపించింది. అయితే టీమిండియా బౌలర్ల ఆఖరి 20 ఓవర్లలో పుంజుకోవటంతో పాకిస్థాన్ మరో రెండు బాల్స్ ఉండగానే ఆలౌట్ అయ్యింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3 వికెట్లు, హార్దిక్ పాండ్యకు రెండు వికెట్లు దక్కాయి. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణాకు తలా వికెట్ దక్కగా.. షమీకి ఒక్క వికెట్ కూడా దక్కలేదు.

# ఏపీలో కొత్తగా మరో నేషనల్ హైవే..

**ఆ రూట్లోనే.. శరవేగంగా పనులు, దూసుకెళ్లిపోవచ్చు.!**



కేంద్రంలో, ఏపీలో ఎన్డీఏ సర్కారు అధికారంలో ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు రహదారి ప్రాజెక్టుల పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే చాలా చోట్ల రహదారి విస్తరణ పనులు, బైపాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ జిల్లాలోని రాయచోటి చాగలమర్రి జాతీయ రహదారి పనులు కూడా జోరందుకున్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ రహదారిని నిర్మించాలని స్థానికులు చాలా ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాయచోటి చాగలమర్రి జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం 2021లో మంజూరు చేసింది. 2021 ఫిబ్రవరిలో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. చాగలమర్రి నుంచి రాయచోటి మధ్య సుమారుగా 120 కిలోమీటర్ల దూరం ఉంటుంది.

ఈ మార్గంలోని రహదారి కొన్నిచోట్ల 7 మీటర్ల వెడల్పు ఉంటే మరికొన్ని చోట్ల 5.5 మీటర్లు మాత్రమే రోడ్డు ఉంది. ఈ నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తేవి. దీంతో రహదారిని విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నిర్ణయానికి అనుగుణంగానే రాయచోటి- చాగలమర్రి జాతీయ రహదారి- 440 విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లె, చక్రాయపేట, వేంపల్లె, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు మీదుగా చాగలమర్రి వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రాయచోటి నుంచి వేంపల్లె వరకు రూ. 250 కోట్లు, వేంపల్లె నుంచి ప్రొద్దుటూరు వరకు రూ. 1000 కోట్లకు కాంట్రాక్టర్లు పనులు దక్కించుకున్నారు. అయితే నాలుగేళ్ల కిందటే విస్తరణ పనులు మొదలుకాగా.. వివిధ కారణాలతో పనులు జరగలేదు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

అయితే ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ సర్కారు కొలువుదీరటంతో రాయచోటి చాగలమర్రి జాతీయ రహదారి పనుల్లో కదలిక వచ్చింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రహదారి విస్తరణ పనుల్లో జాప్యం గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, జిల్లా ఇంఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌లరెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పజెప్పడంతో రహదారి విస్తరణ పనుల్లో వేగం పెరిగింది. వంతెనల నిర్మాణం, రోడ్ల పక్కన మట్టి పనులు వేగంగా జరుగుతున్నాయి. మరో 2 నెలల్లో పనులు పూర్తి కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.


**ఛత్రపతి శివాజీ, బాల్ ఠాక్రే స్ఫూర్తితో**

# జనసేనను స్థాపించానని పవన్ కళ్యాణ్ అన్నారా?

**-2024 చివర్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు**

**-ఆ ఎన్నికల్లో బీజేపీ కూటమి తరఫున పవన్ ప్రచారం**

**-జనసేనకు శివాజీ మహారాజ్, బాల్ ఠాక్రే స్ఫూర్తినిచ్చారన్న పవన్**



ఏపీ విభజన సమయంలో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 2014 మార్చి 14న జనసేన పార్టీని ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న జనసేన.. 2019 ఎన్నికల్లో కేవలం ఒక్క అసెంబ్లీ స్థానానికే పరిమితమైంది. కానీ 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో 21కి 21 సీట్లు గెలుపొందింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. జనసేన పార్టీ ఏర్పాటు చేసిన నాటితో పోలిస్తే.. పవన్ భావజాలంలో ఎంతో మార్పు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే మరాఠా గడ్డ మీద పవన్ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో ఓ పోస్టు కనిపించింది.

## క్లెయిమ్ ఏమిటి?

'శివాజీ మహారాజ్, బాలాసాహెబ్ ఠాక్రేల స్ఫూర్తితో నా పార్టీ స్థాపించబడింది - పవన్ కళ్యాణ్' అనే క్యాప్షన్‌తో హిందూయిజంబిఅండ్‌బిసైన్స్ అనే ఎక్స్ పేజీలో పోస్టు చేశారు.

## వాస్తవమేంటి..?

పవన్ కళ్యాణ్ ఈ మాటలను నిజంగానే అన్నారా అని తెలుసుకోవడానికి సజగ్ టీమ్ ఇంటర్నెట్లో వెతికింది. దీనికి సంబంధించి 2024 నవంబర్ 18న న్యూస్ మీటర్ వెబ్‌సైట్లో ప్రచురితమైన కథనం కనిపించింది. 'మహా ఎన్నికలు: హైదరాబాద్ పాతబస్తీలోని ప్రజలు భారతీయ సంస్కృతిని విమర్శిస్తున్నారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు' అనే శీర్షికతో ప్రచురించిన ఈ కథనంలో.. బల్లార్‌పూర్‌లో మహాయుతి అభ్యర్థి, బీజేపీ నేత సుధీర్ ముంగంటివార్ తరఫున పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించినట్లు రాసుకొచ్చారు.

'ఛత్రపతి శివాజీ, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేలను కొనియాడిన పవన్.. వారు ప్రజలను ఏకం చేశారని అన్నారు. శివాజీ మహారాజ్, బాలాసాహెబ్ ఠాక్రేల స్ఫూర్తితో నా పార్టీ స్థాపించబడిందని పవన్ అన్నట్లు ఈ కథనంలో పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన వీడియోల కోసం యూట్యూబ్‌లో వెతకగా.. 'మరాఠా గడ్డపై పవన్ గర్జన' అనే హెడ్డింగ్‌తో మెరుపు టీవీ 2024 నవంబర్ 17న ప్రసారం చేసిన యూట్యూబ్ లైవ్ వీడియో కనిపించింది.

ఇందులో 'జనసేన చాలా బలంగా తీసుకోవడానికి మహారాష్ట్ర నుంచి కూడా స్ఫూర్తి ఉంది. ఆ స్ఫూర్తి ఒకరు ఛత్రపతి శివాజీ మహారాజ్ అయితే.. ఇంకొకరు బాలాసాహెబ్ థాకరే జీ.. అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. జనసేనకు ఏర్పాటుకు మహారాష్ట్ర నుంచి వీరిద్దరూ స్ఫూర్తినిచ్చారని పవన్ కళ్యాణ్ అన్నారు. అంతే కానీ వీరిద్దరి స్ఫూర్తితోనే జనసేనను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పలేదు.

## ముగింపు:

2024 మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. బల్లార్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ.. జనసేనకు ఛత్రపతి శివాజీ, బాల్ ఠాక్రే స్ఫూర్తినిచ్చారని అన్నారు. అయితే వీరిద్దరి స్ఫూర్తితోనే జనసేన పార్టీని స్థాపించినట్లు ఆయన అనలేదు.

# నా జీవితాన్ని నాశనం చేసే కుట్రలు..

**మన ప్రభుత్వంలో ఇలానా?**

**పవన్‌నే మెప్పించిన వీర మహిళ ఆవేదన.. కాసేపటికే!**



జనసేన పార్టీ .. అభిమానమే అండగా, యువతే వెన్నెముకగా ఏర్పడిన రాజకీయ పార్టీ. పవన్ కళ్యాణ్ ఫ్యాన్ బేస్, ఛరిష్మాతో ఏపీ రాజకీయ యవనికపై అడుగిడిన పార్టీ. 2019 ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసి ఘోరంగా ఓటమి పాలైనప్పటికీ ఎంతో మంది జనసైనికులు, వీర మహిళల పోరాటంతో 2024 ఎన్నికల నాటికి ఏపీ రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది జనసేన. ఎన్నికల్లోనూ వంద శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ విజయ ఢంకా మోగించింది. టీడీపీ, బీజేపీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే జనసైనికులు, వీరమహిళలు అంటేనే కొంతమంది మన మదిలో మెదులుతుంటారు. అలాంటి వారిలో ఒక్కరు కొట్టే కావ్య.

2020లో పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లా పర్యటనకు వెళ్లిన సమయంలో కొట్టె కావ్య వెలుగులోకి వచ్చారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్.. కాలేజీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొట్టే కావ్య మాట్లాడిన మాటలు, చేసిన ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జనసేన వీర మహిళ పవర్ ఫుల్ స్పీచ్ అంటూ ఈ వీడియోలు వైరల్ అయ్యాయి. అయితే ఆ కొట్టే కావ్య ఇప్పుడు ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలిసింది. తాజాగా ఆమె విడుదల చేసిన వీడియో.. ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది.

"గత ప్రభుత్వంలో జరగని న్యాయం మన కూటమి ప్రభుత్వంలో జరుగుతుందనే నమ్మకంతో గత ఎనిమిది నెలలుగా నేను ప్రభుత్వ అధికారులు, పాలకులు, నాయకుల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడుతున్నా. చివరగా అనుకున్నది సాధిస్తున్నాననుకునే సమయంలో.. అధికారులు నాపై అక్రమ కేసులు బనాయించి, ఎఫ్ఐఆర్ పెట్టి నా జీవితాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. మన ప్రభుత్వంలో ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. నాలాంటి దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆడపిల్లకు ఇలాంటి రోజు వస్తునందని అనుకోలేదు. అయినా కూడా నా సమస్యపై నేను న్యాయపోరాటం చేస్తూనే ఉంటా.." అంటూ కొట్టే కావ్య సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

అయితే ఊరిలో ఓ పొలం వివాదంలో కొట్టే కావ్య మీద కేసు నమోదు చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపైనే అక్రమ కేసులు పెట్టారంటూ ఆమె వీడియో విడుదల చేసినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం జనసేన అధిష్టానానికి చేరటంతో పార్టీ స్పందించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని కొట్టే కావ్య తెలియజేశారు. తన వీడియోపై జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి స్పందన వచ్చిందని.. సంబంధిత అధికారులతో మాట్లాడతామని చెప్పారని కొట్టే కావ్య తెలిపారు. తన కేసును జనసేన ఆఫీసు పర్యవేక్షిస్తోందంటూ ధన్యవాదాలు తెలియజేశారు.

# పైకేమే యూట్యూబ్ ఛానెల్ సెటప్..

**లోన చూస్తే యవ్వారం వేరే..!**



రోడ్డు మీద నుంచి అలా వెళ్తూ.. బయటి నుంచి చూస్తే యూట్యూబ్ ఛానెల్ పేరుతో ఓ బోర్డు కనిపిస్తుంది. అలా అని లోపలికి వెళ్దామంటే కుదరదండోయ్. బయటి వ్యక్తులు లోపలికి రాకుండా డిజిటల్ డోర్లు ఉంటాయి. ఆ పక్కనే స్వైపింగ్ మెషీన్లు ఏర్పాటు చేసి ఉంటాయి. ఇది చూసి కార్పొరేట్ తరహాలో యూట్యూబ్ ఛానెల్ నడిపిస్తున్నారని భ్రమపడకండి. అసలు యవ్వారం వేరే. యూట్యూబ్ ఛానెల్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న వైనాన్ని మాచవరం పోలీసులు బట్టబయలు చేశారు. యూట్యూబ్ ఛానెల్ ముసుగులో స్పా సెంటర్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. మాచవరం పోలీసులు జరిపిన ఆకస్మిక తనిఖీలలో ఈ వ్యవహారం బయటపడింది.

వెటర్నరీ కాలనీలోని ఓ స్పా సెంటర్‌లో వ్యభిచారం జరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో మాచవరం పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వ్యభిచారం జరుగుతున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు.. 10 మంది మహిళలు, మరో పది మంది విటులు, స్పా సెంటర్ మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్పా సెంటర్ నిర్వాహకులు పరారీలోఉండగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఆయిల్ డ్రమ్ముల్లో గంజాయి

మరోవైపు ఆయిల్ డ్రమ్ముల్లో అరలు ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని విజయవాడ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రకు చెందిన శేషారావు అనే వ్యక్తి ఓ కాంట్రాక్టర్ వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే విశాఖపట్నంలో గంజాయి తీసుకుని, కర్ణాటకలో అందిస్తే ఎక్కువ డబ్బులు ఇస్తామని శేషారావుకు ఆశచూపారు. డబ్బు మీద ఆశతో శేషారావు అందుకు అంగీకరించాడు. విశాఖపట్నం చేరుకుని అక్కడ ఇద్దరు వ్యక్తుల సహకారంతో నాలుగు ఆయిల్ డ్రమ్ములు ఏర్పాటు చేసుకున్నాడు. అందులో సగం వరకు అరలు ఏర్పాటు చేయించాడు. పైన సగం ఆయిల్ నింపిన శేషారావు.. అడుగు భాగంలో గంజాయి ఉంచాడు.

ఈ డ్రమ్మలను తీసుకుని వ్యానులో కర్ణాటక బయల్దేరాడు. అయితే గంజాయి రవాణాపై పోలీసులకు సమాచారం రావటంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. గంజాయి రవాణా బయటపడింది. వ్యానులో నుంచి 78 కిలోల సరకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శేషారావును అరెస్ట్ చేశారు.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు..

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి**

శ్రీశైలం : భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లను నంద్యాల కలెక్టర్ జీ రాజకుమారి ఆదివారం పరిశీలించారు. హటకేశ్వరం, కైలాస ద్వారం, కమాండ్ కంట్రోల్ రూమ్, పారిశుధ్యం, 30 పడకల ఆసుపత్రి, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సీ విష్ణుచరణ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హటకేశ్వరం, కైలాస ద్వారం ప్రాంతంలో పాదయాత్రగా వస్తున్న భక్తులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నడకదారిలో మెడికల్ క్యాంపులు ఎలా నడుస్తున్నాయి? ఉచితంగా భోజనాలు అందిస్తున్నారా? తాగునీటి సదుపాయం ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొన్నారా? పారిశుధ్యం ఎలా ఉంది.. కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం శ్రీశైల దేవస్థాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ని పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ఎలా పనిచేస్తుంది ? ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఎలా కోఆర్డినేట్ చేసుకొని సమస్యను పరిష్కరిస్తున్నారో సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి.. నడుచుకుంటూ వచ్చి హాస్పిటల్‌లో చేరిన భక్తులను పరామర్శించి.. ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకున్నారు.



# హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక....

### అధ్యక్షుడిగా మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్

### ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్... ఎన్నికైన నూతన పాలకవర్గం



హనుమకొండ, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ రెవెన్యూ గెస్ట్ హౌస్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ తో పాటు నూతన హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, ఉమ్మడి వరంగల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ సభ అధ్యక్షత వహించారు.. తర్వాత నిర్వహించిన ఎన్నిక ప్రక్రియలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి అద్వకేట్ ఎం రాజేందర్ ప్రకటించారు... ఈ ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లాకు సంబంధించిన తొమ్మిది క్లబ్ లకు చెందిన 18 మంది ఓటర్లు సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని బలపరచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పాలకవర్గంలో ప్రెసిడెంట్ గా మల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా యాదగిరి ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా అనిత కోశాధికారిగా లక్ష్మణ్ కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీధర్ల, కుమారస్వామి, లాజర్సు, దయాకర్, అనిల్, రూప ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి ఎం రాజేందర్, కుమార్ ప్రకటించారు..





ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, ప్రసాద్ రావు, ఈశ్వర్ కుమార్, కుమారస్వామి, రమేష్, రాము, తిరుపతిరెడ్డి, రాజేందర్, సాత్విక్, తో పాటు సీనియర్ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులను అభినందించారు...

# ఉసిరికాయల పల్లి అన్న ప్రసన్న వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర నాయకురాలు శ్రీ పగడాల మంజుల గారు



కారేపల్లి, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): కారేపల్లి పబ్లిక్ న్యూస్ ఉసిరికాయలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచ బండి నాగేశ్వరరావు గారి తమ్ముడు రాచబండి చిరంజీవి వారి కుమార్తె అన్న ప్రసన్న వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దాసరి ఐలయ్య పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్ ఉసిరికాయలపల్లి మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు బోడ రవి రెడ్డబోయిన జగ్గయ్య గొడుగు వీరభద్రం పచ్చిపాల శీను తదితరులు పాల్గొన్నారు

# మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మీ పంక్షన్ హాల్లో ఈ నెల 25 న బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):రామగుండం నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్ధాయి సమావేశం ఈ నెల 25 వ తేది ఉదయం 10 గంటలకు సమావేశం (అనంతరం భోజనం)గోదావరిఖని పట్టణం మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించినున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు.

ఈ సమావేశం లో రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గంలోని మాజీ జడ్పీటీసిలు మాజీ ఎంపిపిలు ఎంపీటీసీ లు.

మాజీ కార్పోరేటర్లు మాజీ సర్పంచ్ లు మాజీ ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్స్.మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు.

ఫ్యాక్స్ కమిటి సభ్యులు.

మండల పట్టణ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు హజరు కావాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి కోరుకంటి చందర్ కోరారు.

# కాటారం మండలం మేడిపల్లి గ్రామ పోలి మేరలో వెలసిన హనుమాన్ విగ్రహం

### పసుపు కుంకుమ కొబ్బరికాయలతో విగ్రహానికి పూజలు



కాటారం, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి ప్రాంతంలో ఆంజనేయస్వామి వెలిసినాడు స్వామిని చూడడానికి తాండోపా తండాలుగా వస్తున్న జనం గ్రామ ప్రజలు పలువురు ఆనందంతో పసుపు కుంకుమ కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకున్నారు కొంతమంది భక్తులు పూనకాలతో శివమెత్తారు గ్రామన్ని చల్లగా చూడాలని గ్రామ ప్రజలు ఆంజనేయుని వేడుకున్నారు.

# ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి....

### హనుమకొండలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన డాక్టర్ మౌటం కుమారస్వామి...



హనుమకొండ, 23 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజాంబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమారస్వామి కోరారు... హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్: మౌటం కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని హనుమకొండ లోని గోపాలుపూర్ యూనివర్సిటీ ఏరియా ఎర్రగట్టుగుట్ట భీమారం తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అల్ఫోర్స్ కాలేజీల అధినేత నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరుతున్నాయని గుర్తు చేశారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు... రాబోయే రోజులలో కూడా అనేక నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ భర్తీ చేసేది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల శ్రీనివాస్, ఓస్కుల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు....





# కామ్రేడ్ ముంగి రమేష్ గారి సేవలు మరువలేనివి

### ఆయన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### కామ్రేడ్ ముంగి రమేష్ గారి తొమ్మిదవ వర్ధంతి ఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది

గార్ల,ఫిబ్రవరి 23 (క్రాంతిన్యూస్ ):-సిపిఐ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ మాజీ సిపిఐ మద్దివంచ గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ ముంగి రమేష్ గారి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా సిపిఐ మద్దివంచ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన స్తూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గార్ల మండలం మాజీ వైస్ ఎంపిపి కట్టెభోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే వార్డ్ నెంబర్ గా గెలిచి ప్రజల మన్నలను పొందిన నాయకుడు అని అన్నారు. పార్టీ బలోపేతం కోసం ఎనలేని సేవలందించారని అన్నారు. వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. శాఖ కార్యదర్శిగా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఎన్ని ఆటంకాలు వచ్చిన పార్టీ బలోపేతం కోసం చాలా కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ ముంగి రమేష్ అని అన్నారు.ముంగి రమేష్ గారి ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. కామ్రేడ్ ముంగి రమేష్ గారి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు అందరూ ముందుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలియజేశారు. రానున్న రోజుల్లో ముంగి రమేష్ గారి ఆశయ సాధన కోసం పార్టీ బలోపేతం కోసం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్ మేకపోతుల వెంకన్న రాగం కృష్ణయ్య పొన్నం వెంకటేశ్వర్లు,రాగం పుల్లయ్య,చౌకాల బిక్షం సర్వర్ మియా దాదేమియా రాగం కృష్ణయ్య బైరి శ్రీనివాస్

సయ్యద్ గౌస్ పాషా ధూపాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సైలెంట్ హార్ట్ ఎటాక్' గురించి మీకు తెలుసా?

# ఎవరికి ఎక్కువగా వస్తుంది?

హెల్త్ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్: సాధారణంగా గుండె నొప్పి అంటే ఛాతీలో నొప్పి, ఎడమవైపు చేయి లాగడం, ఒళ్లంతా చెమటలు పట్టడం, భుజం లాగేయడం, వీపులో నొప్పి, ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే కొన్నిసార్లు ఈ లక్షణాలు ఏమి లేకుండా కూడా హార్ట్? ఎటాక్? వస్తుంటుంది. దీనినే సైలెంట్? హార్ట్? ఎటాక్? అంటున్నారు నిపుణులు. దీంతో ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సైలెంట్? హార్ట్? ఎటాక్? విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంతకీ సైలెంట్? హార్ట్? ఎటాక్? రావడానికి కారణాలు ఏంటి? లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సైలెంట్? హార్ట్? ఎటాక్ ఎందుకు వస్తుంది?: ఏ లక్షణాలు లేకుండా, ఏ నొప్పి రాకుండా గుండెపోటు రావడాన్ని సైలెంట్ హార్ట్ ఎటాక్ అంటారని ప్రముఖ ఇంటర్వెన్షనల్? కార్డియాలజిస్ట్? డాక్టర్? అనిల్? క్రిష్ణ చెబుతున్నారు. గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ధమనులు కూడుకపోతే ఇది వస్తుందని.. ఇది గుండె కండరాలకు ఆక్సిజన్, పోషకాల కొరతకు దారితీస్తుందని అంటున్నారు. అయితే ఈ సైలెంట్ హార్ట్? ఎటాక్?లో కూడా రకరకాల గ్రేడ్?లు ఉంటాయని వెల్లడిస్తున్నారు. కొందరిలో ఎలాంటి లక్షణాలు ఉండవని, మరికొందరికి కొద్దిగా ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, అసౌకర్యం వంటివి జరుగుతుంటాయని వివరిస్తున్నారు.

ఎవరికి వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది?: ప్రతీ వ్యాధి రావడానికి ముందు కచ్చితంగా కొన్ని లక్షణాలు ఉంటాయని.. కానీ, చాలా అరుదుగా మాత్రమే గుండెపోటు రావచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా డయాబెటిస్? రోగులకు సైలెంట్? హార్ట్? ఎటాక్ వచ్చే అవకాశం ఎక్కువని డాక్టర్? అనిల్? క్రిష్ణ వెల్లడిస్తున్నారు. ఇదే విషయాన్ని NIH బృందం కూడా స్పష్టం చేసింది. కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఉన్నా.. మిగిలిన వారికి కూడా వచ్చే అవకాశం ఎక్కువని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి వారు జాగ్రత్తగా ఉండాలని.. కచ్చితంగా ఏడాదికోకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. అధిక రక్తపోటు ఉన్నవారు కూడా అప్రమత్తంగా ఉండాలని సలహా ఇస్తున్నారు. స్మోకింగ్?, డ్రింకింగ్? అలవాటు కూడా సైలెంట్ హార్ట్? ఎటాక్?కు దారి తీస్తుందని చెబుతున్నారు.?

సైలెంట్ హార్ట్ ఎటాక్ లక్షణాలు: గుండెపోటు సమయంలో చాలా మందిలో ఎటువంటి లక్షణాలు కనిపించకపోవచ్చని చెబుతున్నారు. కొంతమందిలో తేలికపాటి లక్షణాలు కనిపించవచ్చని అంటున్నారు. అవేంటంటే?



గట్టిగా పట్టేసినట్లు ఉండడం

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

గుండె కొట్టుకునే వేగం పెరగడం

ఛాతీలో తేలికపాటి నొప్పి లేదా అసౌకర్యం

వ్యాయామం చేసేటప్పుడు నొప్పి

కారణం లేకుండా చెమటలు పట్టడం

అలసట

అజీర్ణం

నిద్రలేమిజి

కడుపు నొప్పి, వికారం

పడిపోయినట్లుగా అనిపించడం

ఫ్లూ వంటి లక్షణాలు

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

కొవ్వు పదార్థాలకు దూరంగా ఉంటూ సమతుల ఆహారాన్ని తీసుకోవాలి.

వ్యాయామాలు అలవాటు చేసుకోవాలి.

ఒకవేళ ఇప్పటికే హైబీపీ, షుగర్? ఉంటే క్రమం తప్పకుండా మందులు వాడాలి.

రెగ్యులర్?గా హెల్త్? చెకప్ (బీపీ, షుగర్?, కొలెస్ట్రాల్?)?లు చేయించుకోవాలి.

స్మోకింగ్?, డ్రింకింగ్? అలవాటు మానేయడం

ఆరోగ్యకరమైన బరువు ఉండేలా చూసుకోవాలి.

గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి.

# పక్షవాతం వచ్చే ప్రమాదం ఎవరికి ఎక్కువ?

హెల్త్ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):ఈ రోజుల్లో బిజీ లైఫ్‌లో ప్రజల జీవనశైలి కూడా వేగంగా మారుతోంది. పెరుగుతున్న పని ఒత్తిడి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. అలాంటి సమస్యల్లో పక్షవాతం ఒకటి. శరీరంలో వృద్ధాప్యం, వ్యాధుల కారణంగా ఎక్కువగా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అయితే ప్రస్తుతం యువతలో కూడా ఈ సమస్య పెరుగుతోంది.



వృద్ధులలో పక్షవాతం యొక్క పరిస్థితిని చాలా మంది గమనించి ఉంటారు. ఈ వ్యాధిలో శరీరంలోని కొంత భాగం పనిచేయడం మానేస్తుంది. దీన్ని పక్షవాతం అని కూడా అంటారు. పక్షవాతంలో ఒకవైపు చేయి, కాలు, నోరు, కన్ను ప్రభావితమవుతుంది. పక్షవాతం గురించి ముందుగానే ఏమీ తెలియదు, ఇది కేవలం కొన్ని నిమిషాల్లో శరీరంపై ప్రభావం చూపుతుంది. అలాంటి పరిస్థితుల్లో పక్షవాతం వచ్చే ప్రమాదం ఎవరికి ఉంది, లక్షణాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

పక్షవాతం అంటే ఏమిటి?

పక్షవాతాన్ని బ్రెయిన్ స్ట్రోక్ అని కూడా అంటారు. ఈ పరిస్థితిలో, మెదడులోని ఏదైనా భాగం అకస్మాత్తుగా దెబ్బతినడం లేదా రక్త సరఫరా ఆగిపోవడం వల్ల, ఒక వైపున ఉన్న అవయవాలు పనిచేయడం మానేస్తాయి. దీనినే పక్షవాతం అంటారు. చాలా సార్లు, తేలికపాటి స్ట్రోక్ తర్వాత శరీరం యొక్క ఒక వైపు గణనీయమైన బలహీనత ఉంటుంది.

పక్షవాతం ఎందుకు వస్తుంది?

సాధారణంగా, పక్షవాతం రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి మెదడు రక్తస్రావం, అంటే మెదడుకు వెళ్లే రక్త ప్రసరణలో అడ్డంకులు ఏర్పడటం. రెండవ కారణం మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే పైపులో ఒక రకమైన అడ్డంకి. చాలా సందర్భాలలో, రక్త ప్రసరణలో అడ్డంకుల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. నివేదికల ప్రకారం, 85 శాతం పక్షవాతం కేసులు రక్తాన్ని తీసుకువెళ్లే ధమనుల్లో బ్లాక్ ఏర్పడటం వల్లే సంభవిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

పక్షవాతం వచ్చే ప్రమాదం ఎవరికి ఎక్కువ?

రక్తపోటు రోగులు, డయాబెటిక్ పేషెంట్లు, పెరిగిన లిపిడ్ ప్రొఫైల్ ఉన్నవారికి పక్షవాతం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. గుండె సమస్యలు, రక్తం గడ్డకట్టడంలో సమస్యలు ఉన్న వారు కూడా డేంజర్‌లో ఉన్నట్టే. ఇలాంటి వారికి కూడా పక్షవాతం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

పక్షవాతం సంకేతాలు ఏమైనా ఉన్నాయా?

పక్షవాతం వచ్చే ముందు శరీరంలో కనిపించే సంకేతాలు లేవు. చాలా తక్కువ సందర్భాల్లో ముందుగానే గుర్తించవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోగి ఏదైనా అర్థం చేసుకోవడానికి లేదా పరిస్థితిని నియంత్రించడానికి అవకాశం రాకముందే ఇది చాలా త్వరగా జరుగుతుందని వైద్యుల అభిప్రాయం.

ఈ వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలి

పక్షవాతం ముందుగానే గుర్తించబడదు. కానీ మొదటగా వచ్చిన వారికి చిన్న పక్షవాతం వస్తుంది. ఈ విషయంలో వారు అప్రమత్తంగా ఉండాలి. కొన్నిసార్లు, మాట్లాడటంలో ఇబ్బంది లేదా శరీరంలోని ఒక భాగంలో చాలా తక్కువ వ్యవధిలో బలహీనత ఉంటే, ఇవి తేలికపాటి పక్షవాతం లక్షణాలు కావచ్చు. అయితే.. ఈ పరిస్థితిలో కొంత సమయం తర్వాత రోగి కోలుకుంటారు. వైద్యులు దీనిని %ఱూ% అని పిలుస్తారు. ఇది పక్షవాత సంకేతంగా పరిగణించబడుతుంది.

పక్షవాత లక్షణాలు

సాధారణంగా పక్షవాతం చేతులు, కాళ్లు, నోటిని ప్రభావితం చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక వైపు తీవ్ర ప్రభావం ఉంటుంది. ఒక వైపు శరీర భాగాలు పనిచేయడం మానేస్తాయి. నడవడం, మాట్లాడటం, వ్రాయడం, శరీరాన్ని కదిలించడంలో చాలా ఇబ్బందులు ఉంటాయి. అలాంటి వారికి చాలా బలహీనతలు ఉంటాయి. పక్షవాతం వచ్చే ముందు కంటి చూపు మందగిస్తుంది. పక్షవాతం వచ్చే ముందు నిలబడటం, నడవడంలో ఇబ్బంది పడతారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే అలాంటి వ్యక్తుల్ని వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలి.

# పసుపు కలిపిన ఉసిరి రసం తాగితే?

హెల్త్ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):ఆయుర్వేదంలో పసుపు, ఉసిరికి ప్రత్యేక స్థానం వుంటుంది. ఈ రెండింటిలోని ఔషధీయ గుణాలు పుష్కలం కనుక వీటిని కలిపి తయారు చేసిన రసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పలు అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. అవేమిటో తెలుసుకుందాము.

పసుపు కలిపిన ఉసిరి రసం కాలేయం, లిపిడ్ జీవక్రియ పనితీరుకు మేలు చేస్తుంది.

రక్త ప్రసరణ, మంచి చర్మ సౌందర్యాన్ని, హృదయ సంబంధ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.

ఎర్ర రక్త కణాల ఏర్పాటుకి, శరీరంలో ఆక్సిజన్ బదిలీని ప్రోత్సహిస్తుంది

ఇందులోని మాంగనీస్, ఎముకలు, కీళ్ళు, బంధన కణజాలాల మంచి స్థితిని నిర్వహిస్తుంది.

ఈ జ్యూస్ లోని విటమిన్ సి, శక్తి జీవక్రియను, రోగనిరోధక వ్యవస్థ యొక్క సరైన పనితీరును పెంచుతుంది.

ఆక్సీకరణ ఒత్తిడి నుండి కణాలను రక్షించడంలో సహాయపడుతుంది.

ఇనుము శోషణను మెరుగుపరుస్తుంది.





క్రాంతి
సోమవారం 24 ఫిబ్రవరి 2025

# క్రీడలు

epaper.krtvnews.com



# కింగ్ కోహ్లీ సెంచరీ..

# పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం!



స్పోర్ట్స్ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):దుబాయ్ వేదికగా జరిగిన అత్యంత ఆసక్తికర మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. చాలా రోజుల తర్వాత కింగ్ కోహ్లీ (100) మళ్లీ ముందుండి ఛేజింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. --ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. అతడికి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. రోహిత్ శర్మ (20), హార్దిక్ (8) త్వరగానే అవుట్ అయ్యారు. కోహ్లీ, గిల్, శ్రేయస్ పిచ్‌ను పూర్తిగా అర్థం చేసుకుని పరుగులు రాబట్టారు.



కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా చక్కటి సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ చాలా రోజుల తర్వాత తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. అద్భుతమైన కవర్‌డ్రైవ్‌లతో ఎంతో ఆత్మవిశ్వాసంగా ఆడాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. 56 పరుగులు చేసి చివర్లో అవుట్ అయ్యాడు. పాక్ బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. దీంతో భారత్ 42.3 ఓవర్లలోనే పాకిస్తాన్ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకుంది.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రిజ్వాన్ (77 బంతుల్లో 46), షకీల్ (76 బంతుల్లో 62) చెప్పుకోదగ్గ స్కోర్లు సాధించారు. కుల్‌దీప్ మూడు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు దక్కించుకున్నారు. హర్షిత్ రాణా, జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అక్షర్ పటేల్ అద్భుత ఫీల్డింగ్ చేసి ఇద్దరిని రనౌట్ చేశాడు. ఈ టోర్నీలో భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో మార్చి 2వ తేదీన ఆడబోతోంది.

# విరాట్ కోహ్లి ప్రపంచ రికార్డు.. సచిన్‌కు సాధ్యం కాని ఘనత

స్పోర్ట్స్ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా పద్నాలుగు వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో దిగ్గజ బ్యాటర్, క్రికెట్ దేవుడుగా పేరొందిన సచిన్ టెండుల్కర్ ఆల్‌టైమ్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ సందర్భంగా ఈ అరుదైన ఘనత సాధించాడు.

రాణించిన భారత బౌలర్లు

కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లో భాగంగా భారత్ ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఢీకొట్టింది. దుబాయ్‌లో టాస్ ఓడి తొలుత ఫీల్డింగ్ చేసిన రోహిత్ సేన.. రిజ్వాన్ బృందాన్ని 241 పరుగులకు కట్టడి చేసింది. టీమిండియా బౌలర్లలో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అత్యధికంగా మూడు వికెట్లు తీయగా.. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండు కీలక వికెట్లు కూల్చాడు.

మిగతా వాళ్లలో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీయగా.. పేసర్లలో హర్షిత్ రాణా కూడా ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక పాక్ విధించిన 242 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత ఓపెనర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు.



ఈ క్రమంలో 15 బంతుల్లోనే మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాది 20 పరుగులు చేసిన హిట్‌మ్యాన్.. పాక్ ప్రధాన పేసర్ షాహిన్ ఆఫ్రిది వేసిన అద్భుత బంతికి బౌల్డ్ అయ్యాడు. దీంతో రోహిత్ స్థానంలో క్రీజులోకి వచ్చిన కోహ్లి గిల్‌తో కలిసి నిలకడగా ఆడుతూ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. అయితే, పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ సూపర్ డెలివరీతో గిల్(46)ను పెవిలియన్‌కు పంపాడు.

తొలి క్రికెటర్‌గా వరల్డ్ రికార్డు

ఈ నేపథ్యంలో సరిగ్గా వంద పరుగులు చేసిన తర్వాత టీమిండియా రెండో వికెట్ కోల్పోగా.. కోహ్లి ఆచితూచి ఆడుతూ సహనం ప్రదర్శించాడు. ఈ క్రమంలో పదిహేను పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కోహ్లి వన్డేల్లో 14000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు.

తద్వారా ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్‌గా ఈ రన్‌మెషీన్ నిలిచాడు. అంతేకాదు.. అత్యంత వేగంగా అంటే.. తక్కువ ఇన్నింగ్స్‌లోనే ఈ మైల్‌స్టోన్ అందుకున్న తొలి క్రికెటర్‌గా వరల్డ్ రికార్డు సాధించాడు.

కాగా వన్డేల్లో పద్నాలుగు వేల పరుగులు చేయడానికి సచిన్ టెండుల్కర్‌కు 350 ఇన్నింగ్స్ అవసరమైతే.. కోహ్లి 287వ ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత సాధించడం విశేషం. తద్వారా 300లోపు ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ నమోదు చేయడం గమనార్హం.

ఈ క్రమంలోనే వన్డేల్లో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో కోహ్లి మూడో స్థానానికి ఎగబాకాడు. ఇదిలా ఉంటే.. పాక్‌తో మ్యాచ్‌లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న కోహ్లి అభిమానులకు కనువిందు చేశాడు.

వన్డేల్లో అత్యధిక పరుగుల వీరులు

1.సచిన్ టెండుల్కర్(ఇండియా)- 18426 రన్స్(452 ఇన్నింగ్స్)

2.కుమార్ సంగక్కర(శ్రీలంక)- 14234 రన్స్(380 ఇన్నింగ్స్)

3.విరాట్ కోహ్లి(ఇండియా)- 14000ం రన్స్(287 ఇన్నింగ్స్)లి

4. రిక్కీ పాంటింగ్(ఆస్ట్రేలియా)- 13704 రన్స్(365 ఇన్నింగ్స్)

5. సనత్ జయసూర్య(శ్రీలంక)- 13430 రన్స్(433 ఇన్నింగ్స్).



# ఆగస్టులో సూపర్ యోధ రాక

మూవీ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):'హనుమాన్' విజయంతో జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు హీరో తేజ సజ్జా. ఇప్పుడాయన నుంచి రానున్న మరో బహుభాషా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో 2డీ, 3డీ ఫార్మాట్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం శనివారం ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అందులో తేజ మంచు పర్వతాల మధ్య శక్తులు నిండిన కర్ర పట్టుకుని యాక్షన్ కోణంలో కనిపించారు. ఆయన ఈ సినిమాలో సూపర్ యోధగా అందర్నీ అలరించనున్నారు. ఈ సినిమా కోసం చిత్ర బృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించిందని.. అది ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి.



# ఛాన్స్ వస్తే ముద్దు సీన్స్ చేస్తా

మూవీ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):మజాకా' తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి రీతూ వర్మ . ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఆన్‌స్క్రీన్ ముద్దు సన్నివేశాలకు తాను వ్యతిరేకం కాదన్నారు. అవకాశం వస్తే కిస్, హగ్ సన్నివేశాల్లో యాక్ట్ చేస్తానని అన్నారు. “ముద్దు సన్నివేశాలకు సంబంధించిన చిత్రాల్లో నాకు అవకాశం రాలేదు. కథ డిమాండ్ చేస్తే అలాంటి సన్నివేశాల్లో యాక్ట్ చేయడానికి నేను ఏమాత్రం ఇబ్బందిపడను. ఈ అమ్మాయి ఇలాంటి పాత్రలు చేయదని కొంతమంది ఓ నిర్ణయానికి వచ్చేస్తారు. ఆ కారణంతోనే నా వద్దకు అలాంటి కథలు రావడం లేదు అనుకుంటా” అని రీతూవర్మ చెప్పారు.

'పెళ్లి చూపులు 2' గురించి ఆమె మాట్లాడారు. “పెళ్లి చూపులు' నాకు ప్రత్యేకమైన చిత్రం. స్నేహితులంతా కలిసి చిన్న బడ్జెట్‌లో సినిమా చేశాం. ఫలితం ఎలా ఉంటుందనేది మేము ఎప్పుడూ ఊహించలేదు. ఒక మంచి సినిమా చేస్తున్నామనే నమ్మకంతో దానిని పూర్తి చేశాం. రిలీజ్ అయ్యాక అది మా అందరి జీవితాలను మార్చేసింది. విజయ్ దేవరకొండ ఇంత పెద్ద స్టార్ అవుతాడనుకోలేదు. కానీ, అతను తప్పకుండా సక్సెస్ అవుతాడనుకునేదాన్ని. తరుణ్ భాస్కర్ ప్రస్తుతం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ రాస్తున్నారు. 'పెళ్లి చూపులు 2' కూడా ఆయన తెరకెక్కిస్తే బాగుంటుందని నా భావన. అవకాశం వస్తే విజయ్, నేను కలిసి యాక్ట్ చేస్తాం”అని తెలిపారు. 'మజాకా' చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటించారు. నక్కిన త్రినాథ్‌రావు దర్శకుడు. ఫిబ్రవరి 26న విడుదల కానుంది.



# ఆ విషయంలో బాధగానే ఉంది

మూవీ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.' అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. ఆ వ్యాఖ్యలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది తప్సీ. 'ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. నాకేం ఇబ్బంది లేదు. కంగనా ఎంతో టాలెంట్ కలిగిన నటి. ఆమెను కాపీ కొట్టానంటే సంతోషంగా స్వీకరిస్తా. ఒక వ్యక్తి ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి.


నేనైతే నాలా స్వశక్తితో ఎలాంటి నేపథ్యం లేకుండా ఎదిగిన అమ్మాయిని ఈ విధంగా విమర్శించను. కంగనాను కాపీ కొడుతున్నాను అన్నందుకు బాధలేదు కానీ.. కంగనాకు ఇచ్చినంత పారితోషికం నాకు రావడంలేదు. ఆ విషయంలో మాత్రం కాస్త బాధగా ఉంది.' అంటూ అందంగా నవ్వేసింది తాప్సీ.



# ప్రత్యేక గీతంలో చిందేస్తున్న పూజ

మూవీ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):తమిళ చిత్రసీమలో వరుస సినిమాలతో జోరు చూపిస్తోంది నటి పూజా హెగ్డే. ప్రస్తుతం ఆమె.. సూర్య కలిసి నటించిన 'రెట్రో' విడుదలకు సిద్ధమవుతుండగా.. విజయ్‌తో చేస్తున్న 'జన నాయగన్' చిత్రీకరణ దశలో ఉంది. ఈలోపే రజనీకాంత్ - లోకేశ్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కూలీ'లో ప్రత్యేక గీతం చేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంది. ఇప్పుడీ పాట కోసం పూజా సెట్లోకి అడుగు పెట్టినట్లు సమాచారం. దీనికోసం చిత్ర బృందం ప్రత్యేకంగా ఓ భారీ సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అందులోనే ఈనెలాఖరు వరకు పాట చిత్రీకరణ కొనసాగనుందని తెలిసింది. హుషారుగా సాగే ఈ మాస్ గీతానికి అనిరుధ్ స్వరాలు సమకూర్చారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ డ్రామాలో.. రజనీ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఆమిర్ ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆగస్టులో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది.

# యుద్ధ భూమిలోకి రావణ!



మూవీ న్యూస్ , 23 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):యశ్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తున్న బహుభాషా చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇప్పుడీ పాత్రకు సంబంధించిన చిత్రీకరణ ముంబయిలో ప్రారంభమైనట్లు సమాచారం. దీనిలో భాగంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన గ్రీన్‌మ్యాట్ సెట్‌లో యశ్‌పై యుద్ధ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ఈ షెడ్యూల్‌లో రణ్‌బీర్ కనిపించరని.. రావణ పాత్రకు సంబంధించిన యుద్ధ ఘట్టాల్నే చిత్రీకరిస్తున్నారని తెలుస్తోంది. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతుండగా.. తొలి భాగం 2026 దీపావళికి.. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక ప్రస్తుతం యశ్ నటిస్తున్న మరో సినిమా 'టాక్సిక్' కూడా చిత్రీకరణ దశలోనే ఉంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com